RNI-TELTEL/2017/72695

23 అక్టోబర్ 2022

# శుభ తెలంగాణ

ఆదివారం | మేడ్చల్

సంపుటి : 5, సంచిక :235

ఎడిటర్: ఎస్ సీ శేఖర్

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## ప్రధాని మోదీపై క్రేజ్ తగ్గింది..
# ప్రత్యామ్నాయ శక్తిగా సీఎం కేసీఆర్



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** దేశంలో ప్రధాని నరేంద్రమోదీ క్రేజ్ తగ్గిందని, ఇప్పుడు దేశం అంతటా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యామ్నాయ శక్తిగా మారారని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో శనివారం జరిగిన మీట్ ది ప్రెస్‌లో మంత్రి జగదీష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రధాని మోదీపై క్రేజ్ తగ్గిందని, ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యామ్నాయ శక్తిగా మారారు అన్నారు. దశ,దిశలా కేసీఆర్ కీర్త వ్యాపిస్తున్నందున కమలనాథులు భయాందోళనకు గురవుతున్నారన్నారు. ఢిల్లీకి కేసీఆర్

వివరాలు 2లో..

# అవసరం తీరాక బయటకు నెట్టేస్తడు..



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** సీఎం కేసీఆర్ తన అవసరం కోసం ఏమైనా చేస్తడని, అవసరం తీరాక ఎంతటి వారినైనా బయటకు నెట్టేస్తడని మునుగోడు ఉప ఎన్నిక బీజేపీ స్టీరింగ్ కమిటీ చైర్మన్ వివేక్ వెంకటస్వామి ఆరోపించారు. శనివారం మునుగోడులో బీజేపీ అభ్యర్థి రాజగోపాల్ రెడ్డి తరఫున వివేక్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ పై ఆయన విరుచుకుపడ్డారు. ఎన్నికలు వచ్చినప్పుడే కేసీఆర్ కు ప్రజలు, ఉద్యమకారులు గుర్తుకు వస్తారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ సీఎం అయ్యాక తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా వ్యవహరించిన ఎందరో ఉద్యమకారులను పార్టీ నుంచి బయటకు పంపించారని గుర్తుచేశారు. ఈటల రాజేందర్ లాంటి చాలామందిని కేసీఆర్ రాజకీయంగా వాడుకుని వదిలేశారని ఫైర్ అయ్యారు. అయితే ఈటలకు బీజేపీ అండగా నిలిచిందని చెప్పారు. హుజూరాబాద్ ఉప ఎన్నికలో ఈటల రాజేందర్

వివరాలు 2లో..

# కాంగ్రెస్, టీఆర్ఎస్ రెండూ ఒక్కటే



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** మునుగోడు: టీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు రెండూ ఒక్కటేనని బీజేపీ ఎంపీ డాక్టర్ లక్ష్మణ్ ఆరోపించారు. బీజేపీ అభ్యర్థి రాజగోపాల్ రెడ్డి తరఫున మునుగోడులో ఎంపీ లక్ష్మణ్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. టీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ తోడు దొంగలని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ కు అధ్యక్షుడు ఎవరు ఉండాలో కేసీఆరే నిర్ణయిస్తారని ఆరోపించారు. కాంగ్రెస్ కు ఓటేస్తే... టీఆర్ఎస్ కు వేసినట్లేనని స్పష్టం చేశారు. కేసీఆర్ కేబినేట్లో ఆయన కొడుకు, కూతురు, అల్లుడికి మాత్రమే సామాజిక న్యాయం జరిగిందని ఎద్దేవా చేశారు. ఓ వైపు పీఎం మోడీ సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధి కోసం పని చేస్తుంటే.. కేసీఆర్ మాత్రం తన కుటుంబం కోసం పనిచేస్తున్నారని మండిపడ్డారు. వివిధ పథకాల పేరుతో

వివరాలు 2లో..

## లారీ ఓనర్లు, డ్రైవర్ల సమస్యలను పరిష్కరిస్తాం



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** రంగారెడ్డి జిల్లా: బీజేపీ నాయకులు కావాలనే మునుగోడు ఉప ఎన్నికను తీసుకొచ్చారని మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. జిల్లాలోని తుర్కయంజాల్ మున్సిపాలిటీ మన్నెగూడలో నిర్వహించిన లారీ ఓనర్స్, డ్రైవర్ల ఆత్మీయ సమ్మేళనం

వివరాలు 2లో..

## ఆర్టీసీ కార్మికులకు కంటి తుడుపు చర్యగా రెండు
# డీఏలు ఇచ్చిన్రు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** మునుగోడు బై పోల్ నేపథ్యంలోనే ఆర్టీసీ కార్మికులకు డీఏ ప్రకటించారని ఆర్టీసీ తెలంగాణ మజ్దూర్ యూనియన్ నాయకులు అశ్వత్థామ రెడ్డి, తిరుపతి మండిపడ్డారు. సోమాజీగూడ ప్రెస్ క్లబ్ లో మాట్లాడిన టీఎంయూ నాయకులు రాష్ట్ర ప్రభుత్వ తీరుపై ఆగ్రహం

వివరాలు 2లో..

## అభివృద్ధే కులం.. సంక్షేమమే మతం..
# జనహితమే అభిమతం..

### పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించండి.. మోదీకి కేటీఆర్ డిమాండ్

### లారీ డ్రైవర్ల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి కేటీఆర్



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** లారీ డ్రైవర్ల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి కేటీఆర్

తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల అభివృద్ధే టీఆర్ఎస్ లక్ష్యమని మంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణ రాకముందు.. వచ్చిన తర్వాత రాష్ట్రంలో చాలా మార్పులు జరిగాయని కేటీఆర్ గుర్తు చేశారు. అభివృద్ధి విషయంలో ప్రపంచదేశాల్లో ఎన్నో నగరాలను దాటుకుని హైదరాబాద్ కు అవార్డు వచ్చిందని.. అందుకు తాను గర్వపడుతున్నట్లు చెప్పుకొచ్చారు. మన్నెగూడలో లారీ ఓనర్స్, డ్రైవర్ల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. ముడి చమురు ధర రోజురోజుకి మారుతోందని చెప్పారు. సెస్సులు రద్దు చేసి పెట్రోల్, డీజిల్ ధర తగ్గించాలని.. కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జన్ ధన్ పేరుతో 15 లక్షలు పడతాయని కేంద్రం చెప్పింది. కాని ఒక్క లబ్ధిదారుని ఖాతాలో కూడా పైసా పడలేదని చెప్పారు. గతంలో సిలిండర్ ధర రూ.400 ఉంటే ఇప్పుడు రూ.1200లకు పెంచారని మోడీ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయిల్ కంపెనీలు, కార్పొరేట్ కంపెనీలకు రాయితీలు ఇస్తున్నారు కాని.. ఆడపిల్లకు ఎందుకు రాయితీలు ఇవ్వడం లేదని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన ప్రశ్నించారు.

**ఫ్లోరోసిస్ వ్యాధిని తరిమికొట్టాం: మంత్రి కేటీఆర్**

ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఒకప్పుడు ఫ్లోరోసిస్ వ్యాధితో ప్రజలు జీవచ్ఛవాలుగా మారిపోయారని మంత్రి కేటీఆర్ అన్నారు. ప్రజలు ఫ్లోరోసిస్ వ్యాధితో బాధపడుతుంటే కేసీఆర్ తట్టుకోలేకపోయారని అన్నారు. నల్గొండ పరిధిలోని అన్ని గ్రామాల్లో కేసీఆర్ పర్యటించి ప్రజలకు ధైర్యం చెప్పారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఫ్లోరోసిస్ ను తరిమికొట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుని.. నాలుగేళ్లలో ఫ్లోరోసిస్ ను పూర్తిగా నయం చేశారని చెప్పారు. మిషన్ కాకతీయతో చెరువులు బాగు చేసుకున్నామన్నారు. తెలంగాణ రాకముందు కరెంటు ఉంటే వార్త అని, ఇప్పుడు 15 నిమిషాల పాటు కరెంటు పోతే వార్త అవుతోందన్నారు. రాష్ట్రంలోని అన్ని సెక్టార్లకు కరెంటు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే అన్నారు.

**వాహన రంగం కుదేలైంది : మంత్రి అజయ్**

వాహన రంగం కుదేలవ్వడానికి కేంద్ర ప్రభుత్వమే కారణమని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆరోపించారు. రాష్ట్రంలో కరోనా ఉధృతితో లారీలు తిరగలేదనే ఉద్దేశంతో ట్యాక్స్ ను కూడా రద్దు చేశామని చెప్పారు. కరోనాతో ఫిట్ నెస్ సర్టిఫికేట్స్ రెన్యూవల్ చేసుకోలేని కారణంగా.. రోజుకు 50 రూపాయల ఛార్జ్ ను ముఖ్యమంత్రి కేసీఆర్ రద్దు చేశారని చెప్పారు. గ్రీన్ ట్యాక్స్ ను తగ్గిస్తామన్నారు. 12ఏళ్ల లోపు సర్వీసు ఉన్న వాహనాలకు రూ.1500, 12ఏళ్లకు పైగా సర్వీసు కలిగిన వాహనాలకు రూ.3000 ఉండేలా వెసులుబాటు కల్పిస్తామని హామీ ఇచ్చారు. వాహనాల లైసెన్స్ లను అధికారులు ఎట్టి పరిస్థితుల్లోనూ రద్దు చేయకుండా చూస్తామన్నారు. ఎక్కడైనా రవాణశాఖ అధికారులు ఇబ్బందులు పెడితే తన దృష్టికి తీసుకుని రావాలని కోరారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఇచ్చిన ఆదేశాలను తప్పకుండా పాటిస్తామన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కేసీఆర్, కేటీఆర్ చేతుల్లోనే ఉందని చెప్పారు.

# నార్సింగి వద్ద రూ.1 కోటి సీజ్...

పరారీలో కోమటిరెడ్డి సుమంత్ రెడ్డి, కోమటిరెడ్డి సూర్య పవన్ రెడ్డి




వివరాలు 2లో..

- మణికొండ పరిధిలోని నార్సింగి వద్ద ఘటన
- మణికొండ నుంచి మునుగోడుకు రూ.1 కోటి తరలించే యత్నం
- నార్సింగి రోటరీ వద్ద కారును పట్టుకున్న పోలీసులు
- నగదుతో పాటు నలుగురిని అరెస్ట్ చేసిన పోలీసులు
- విచారణలో వెలుగులోకి వచ్చిన కోమటిరెడ్డి సుమంత్ రెడ్డి, కోమటిరెడ్డి సూర్య పవన్ రెడ్డిల పేర్లు

## కోమటిరెడ్డిని సొంత అన్నగా భావించా..
# ఆయన వైఖరి బాధిస్తోంది



- మునుగోడు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పాల్వాయి స్రవంతి
- కోమటిరెడ్డి చేసింది నమ్మక ద్రోహమేనన్న స్రవంతి
- ప్రచారానికి రాని కోమటిరెడ్డిపై అధిష్ఠానానికి ఫిర్యాదు చేస్తానని వెల్లడి

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** మునుగోడు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పాల్వాయి స్రవంతి... భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. కోమటిరెడ్డిని తాను తన సొంత అన్నగా

వివరాలు 2లో..

## కోమటిరెడ్డి వ్యాఖ్యలపై
# ఏఐసీసీ నేతలే మాట్లాడతారు

- మునుగోడులో కాంగ్రెస్ గెలవదన్న కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
- వెంకట్ రెడ్డి వ్యాఖ్యలపై తానేమీ మాట్లాడనన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి
- ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి తీరుతుందని ధీమా



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** మునుగోడు ఉప ఎన్నికల ప్రచారానికి దూరంగా ఉండటమే కాకుండా... ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతి ఎలాగూ గెలవరని వ్యాఖ్యలు చేసిన ఆ పార్టీ సీనియర్ నేత, భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వ్యాఖ్యలు కలకలం రేపుతున్నాయి. ఈ వ్యాఖ్యలపై ఇప్పటికే స్రవంతి స్పందించగా.. తాజాగా నల్లగొండ ఎంపీగా ఉన్న టీపీసీసీ మాజీ చీఫ్ ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా స్పందించారు. కోమటిరెడ్డి వ్యాఖ్యలపై ఏఐసీసీ నేతలే మాట్లాడతారని ఆయన అన్నారు. ఈ వ్యాఖ్యలపై తానేమీ చెప్పేది లేదని కూడా ఆయన తేల్చి చెప్పారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఉత్తమ్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఎవరేం మాట్లాడినా మునుగోడు ఓటర్లు పట్టించుకోరన్న ఉత్తమ్... ఎన్నికల్లో మాత్రం కాంగ్రెస్ పార్టీ తప్పనిసరిగా విజయం సాధించి తీరుతుందని చెప్పారు. ఈ సందర్భంగానే పార్టీలో జరుగుతున్న పరిణామాలపై తానేమీ మాట్లాడబోనని కూడా ఆయన అన్నారు. ఎనిమిదిన్నరేళ్లుగా ఏమీ చేయని బీజేపీ, టీఆర్ఎస్ లు ఇప్పుడేం చేస్తాయని నిలదీశారు. మునుగోడులో కాంగ్రెస్ పార్టీకి మంచి ఆదరణ ఉందని, ఈ దఫా కూడా స్రవంతి వైపే మునుగోడు ఓటర్లు నిలబడతారని ఉత్తమ్ చెప్పారు.

# తెలంగాణకి కాబోయే సీఎంని..నన్నే ఆపుతారా..




**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ప్రజాశాంతి పార్టీ అధినేత కేఏపాల్ మునుగోడు నియోజకవర్గంలో ప్రచారం నిర్వహిస్తున్నారు. దాంతో అధికారులు కేఏ పాల్ వాహనాన్ని అడ్డుకోగా, ఆయన వారిపై మండిపడ్డారు.చండూరులో ప్రజాశాంతి పార్టీకి చెందిన రెండు ప్రచార వాహనాలు ముందు వెళుతుండగా, వాటి వెనుక కేఏ పాల్ వాహనం వస్తోంది. అయితే కేఏ పాల్ వాహనాన్ని అధికారులు నిలిపివేశారు. దాంతో ఆగ్రహం వ్యక్తం చేసిన కేఏ పాల్%ొ% నన్నే ఆపుతారా%ొ% ఎవరిచ్చారు మీకు ఈ అధికారం .. నేను తెలంగాణకు కాబోయే సీఎంను%ొ% రెస్పెక్ట్ ఇవ్వండి అంటూ తీవ్ర స్వరంతో వ్యాఖ్యానించారు. అంతేకాదు, ఎలక్షన్ కమిషనర్ వికాస్ రాజ్ తన ఫాలోవర్ అని, తాను అనుమతి తీసుకునే ప్రచారం చేస్తున్నానని స్పష్టం చేశారు. ఈ క్రమంలో, తనను ఆపిన అధికారిని నీ పేరేంటని ప్రశ్నించారు. ఆ అధికారి చెప్పకపోయేసరికి మెడలోని

వివరాలు 2లో..

# థియేటర్లలో భద్రతా ప్రమాణాలు పాటించాలి..



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** సినిమా థియేటర్లలో భద్రతా ప్రమాణాలు పాటించాలని సీపీ స్టీఫెన్ రవీంద్ర వెల్లడించారు. సైబరాబాద్ పరిధిలోని పలు సినిమా థియేటర్ల యజమానులకు పోలీసులు నోటీసులు అందించారు. రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల థియేటర్ యజమానులతో సీపీ స్టీఫెన్ రవీంద్ర

వివరాలు 2లో..

# కాంగ్రెస్, టీఆర్ఎస్ రెండూ ఒక్కటే

-మొదటి పేజి తరువాయి
కేసీఆర్ రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీఆర్ఎస్ నాయకులు ఓటర్లను ప్రలోభపెడుతున్నారని, అయితే ఎన్ని కుట్రలు పన్నినా మునుగోడులో గెలిచేది బీజేపీ మాత్రమేనని లక్ష్మణ్ ధీమా వ్యక్తం చేశారు.

# అవసరం తీరాక బయటకు నెట్టేస్తడు..

-మొదటి పేజి తరువాయి
ను ఓడించడానికి కేసీఆర్ ఎన్నో కుట్రలు పన్నారని, ప్రజా ధనాన్ని విచ్చలవిడిగా ఖర్చు చేశారని ఆరోపించారు. హుజూరాబాద్ లో కేసీఆర్ అధికార దుర్వినియోగానికి ప్రయత్నిస్తే అడ్డుకున్నామని.. పార్టీ కార్యకర్తలు, నాయకుల కృషి ప్రజల అండదండలతో ఈటల రాజేందర్ ను గెలిపించుకున్నామని వివేక్ గుర్తు చేశారు.

రాజగోపాల్ అనుచరులను కొనాలని కేసీఆర్ ప్రయత్నిస్తుండు

కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అనుచరులను కొనుగోలు చేయడానికి సీఎం కేసీఆర్ ప్రయత్నిస్తున్నారని వివేక్ వెంకటస్వామి ఆరోపించారు. కానీ రాజగోపాల్ రెడ్డి అనుచరులు కేసీఆర్ మాయలో పడే పరిస్థితిలో లేరని తేల్చి చెప్పారు. అధికారం, డబ్బు బలంతో ప్రతిపక్ష నాయకులను కేసీఆర్ కొంటున్నారని, అయితే ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. కేసీఆర్ మాటలను నమ్మి మోసపోవద్దని నాయకులను కోరారు. మునుగోడు ప్రజల అభివృద్ధి కోసమే రాజగోపాల్ రెడ్డి రాజీనామా చేశారని గుర్తు చేశారు. కేసీఆర్ కు బుద్ధి చెప్పేలా మునుగోడు ప్రజలు భారీ మెజారిటీతో రాజగోపాల్ రెడ్డిని గెలిపించాలని వివేక్ వెంకటస్వామి కోరారు.

# ఆర్టీసీ కార్మికులకు కంటి తుడుపు చర్యగా రెండు డీఏలు ఇచ్చిన్రు

-మొదటి పేజి తరువాయి
వ్యక్తం చేశారు. మొదటి నుంచి ఆర్టీసీ కార్మికుల పట్ల ముఖ్యమంత్రి వైఖరి సరిగ్గా లేదని విమర్శించారు.కార్మికులకు రావాల్సిన పే రివిజన్, బాండ్ల డబ్బులు, సీసీఎస్ బకాయిలు, ఉద్యోగ భద్రత లాంటి అంశాలను పక్కనపెట్టి.. కంటి తుడుపు చర్యగా రెండు డీఏలు ఇచ్చారని ఫైర్ అయ్యారు. తెలంగాణ కోసం జరిగిన సకల జనుల సమ్మెకు సంబంధించిన బకాయిలు ఇప్పటివరకు చెల్లించని ప్రభుత్వం.. ఎన్నికల వేళ తప్పుడు ప్రచారాలు చేసుకుంటోందని ఆరోపించారు. ఆర్టీసీలో కారుణ్య నియామకాలు రెగ్యులర్ గా చేపట్టడంతో పాటు 2013 నాటి బాండ్ల డబ్బుల చెల్లింపులు జరపాలని డిమాండ్ చేశారు. కంటి తుడుపు చర్యలతో మభ్యపెట్టాలని చూస్తే కార్మికుల ఆగ్రహానికి గురికాక తప్పదని టీఎంయూ నాయకులు హెచ్చరించారు.

# థియేటర్లలో భద్రతా ప్రమాణాలు పాటించాలి..

-మొదటి పేజి తరువాయి
సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. తప్పనిసరిగా థియేటర్ లైసెన్సులు రెన్యువల్ చేసుకోవాలని తెలిపారు. లైసెన్సులు రెన్యువల్ చేసుకోకుంటే చట్ట పరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. రద్దీగా ఉండే రోడ్లపై ఉన్న థియేటర్లు టైమ్ షెడ్యూల్ పాటించాలని నోటీసుల్లో పేర్కొన్నారు. థియేటర్ల ఎదుట ట్రాఫిక్ జామ్ అవకుండా చూసుకోవాలని, వాహనాలకు ప్రత్యేక పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు చేయాలని చెప్పారు.

# నార్సింగి వద్ద రూ.1 కోటి సీజ్...

-మొదటి పేజి తరువాయి
మునుగోడు ఉప ఎన్నికల నేపథ్యంలో పెద్ద ఎత్తున నగదు పట్టుబడుతోంది. ఇప్పటికే కోట్లాది రూపాయల నోట్ల కట్లను స్వాధీనం చేసుకున్న పోలీసులు,. తాజాగా శనివారం మణికొండ పరిధిలోని నార్సింగి వద్ద మరో రూ.1 కోటి నగదును సీజ్ చేశారు. ఈ ఘటనలో సంబంధం ఉందని భావిస్తున్న కోమటిరెడ్డి సుమంత్ రెడ్డి, కోమటిరెడ్డి సూర్య పవన్ రెడ్డి పరారీలో ఉన్నట్లు పోలీసులు ప్రకటించారు. వీరితో పాటు పరారీలో ఉన్న మరో వ్యక్తి హర్షవర్ధన్ రెడ్డి కోసం గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే... మణికొండలోని ఓ విల్లా నుంచి రూ.1 కోటి నగదును మునుగోడులో ఉన్న సుమంత్ రెడ్డి, సూర్యపవన్ రెడ్డిలకు అందజేసేందుకు నలుగురు వ్యక్తులు కారులో బయలుదేరారు. నార్సింగి రోటరీ వద్దకు రాగానే పోలీసులు కనిపించడంతో వీరు కారు వేగాన్ని పెంచారు. దీంతో అనుమానించిన పోలీసులు వీరిని వెంబడించి మరీ కారును పట్టుకున్నారు. కారును సోదా చేయగా... అందులో రూ.1 కోటి నగదు బయటపడింది. నగదుతో పాటు కారులోని నలుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరిని విచారించగా... సుమంత్ రెడ్డి, సూర్యపవన్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డిల పేర్లు వెలుగుచూశాయి.

# తెలంగాణకి కాబోయే సీఎంని..నన్నే ఆపుతారా..

-మొదటి పేజి తరువాయి
ఐడీ కార్డు పట్టుకుని అందులోని పేరును చూసే ప్రయత్నం చేశారు. ఈ దశలో ఇతర అధికారులు జోక్యం చేసుకుని కేఏ పాల్ కు సర్దిచెప్పడంతో ఈ వ్యవహారం అంతటితో ముగిసింది. కేఏ పాల్ తన అనుచరులతో కలిసి అక్కడ్నించి వెళ్లిపోయారు.

# లారీ ఓనర్లు, డ్రైవర్ల సమస్యలను పరిష్కరిస్తాం

-మొదటి పేజి తరువాయి
కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా టీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తోందని చెప్పారు. లారీ ఓనర్లు, డ్రైవర్ల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఒకప్పుడు లారీ ఉందంటే ఆ వ్యక్తికి సమాజంలో చాలా గౌరవం దక్కేదని గుర్తు చేశారు. కానీ నేడు పదుల సంఖ్యలో లారీలున్నా.. లారీ ఓనర్లకు దక్కాల్సినంతా గుర్తింపు దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎందరికో ఉపాధినిస్తున్న లారీ ఓనర్లను గౌరవించాలని కోరారు. కేసీఆర్ ప్రభుత్వంలో జిల్లాకో డ్రైవింగ్ స్కూల్ ఏర్పాటు చేశామని చెప్పారు. తెలంగాణను ఆగం చేయాలనే కుట్రతోనే మునుగోడు ఎన్నిక..అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్న తెలంగాణ రాష్ట్రాన్ని ఆగం చేయాలనే దురుద్దేశంతోనే బీజేపీ మునుగోడు ఉప ఎన్నికకు కుట్రలు పన్నిందని మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. రాజగోపాల్ రెడ్డి కాంట్రాక్ట్ కోసమే బీజేపీలో చేరారని, ఆయన స్వార్థం వల్లే మునుగోడు ఎన్నిక వచ్చిందని విమర్శించారు. మునుగోడు ఎన్నిక వల్ల అక్కడి ప్రజలకు ఇబ్బందులే తప్ప ఎలాంటి ప్రయోజనం లేదని చెప్పారు. జాతీయ రాజకీయాల్లోకి రాకుండా బీఆర్ఎస్ ను ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయని మండిపడ్డారు. రాష్ట్రానికి కాబోయే సీఎం కేటీఆర్ అని పేర్కొన్న మంత్రి... కేటీఆర్ సీఎం అయ్యాక రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. లారీ ఓనర్లు, డ్రైవర్లు మునుగోడులో టీఆర్ఎస్ కే మద్దతు పలుకుతున్నారని, అక్కడ గెలిచేది తమ అభ్యర్థేనని మంత్రి శ్రీనివాస్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు.

# ప్రధాని మోదీపై క్రేజ్ తగ్గింది.. ప్రత్యామ్నాయ శక్తిగా సీఎం కేసీఆర్

-మొదటి పేజి తరువాయి
భయం పట్టు-కుందని, ఆ భయంతోటే ప్రతిపక్షాలను బలహీన పరచే కుట్రలు చేస్తున్నారన్నారు. ప్రాంతీయ పార్టీలను అస్థిర పరచే కుయుక్తులు చేస్తున్నారని అందులో భాగమే మునుగోడు ఉప ఎన్నిక అన్నారు. టీఆర్ఎస్ను నిలువరించే కుట్రలో భాగమే ఉప ఎన్నిక వచ్చిందన్నారు. తెలంగాణా సంక్షేమ పథకాలు సరిహద్దు రాష్ట్రాలను దాటుతున్నాయని, గుజరాత్లోనూ తెలంగాణ పథకాల గురించి చర్చ మొదలైందన్నారు. కుటుంబ స్వార్థం కోసమే రాజగోపాల్ రాజీనామా చేశారని, బిజెపి ఎత్తుగడలో ఆయన ఒక పావుగా మారాడన్నారు. మునుగోడుకు కొత్తగా వచ్చింది అమిత్ షా, నడ్డా లే, ఉద్యమ కాలం నుండే ముఖ్యమంత్రి కేసీఆర్కు మునుగోడు ప్రజలకు సుపరిచితమే అన్నారు. వరద కాలువలే ఫ్లోరోసిస్కు శాశ్వత పరిష్కారమని, ఆరు ఏండ్లలో ఫ్లోరోసిస్ను పారద్రోలిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్దే అన్నారు. తెలంగాణా సమాజం కోవర్ట్ రాజకీయాలను కోరుకోవడం లేదన్నారు. జాతీయ స్థాయిలో బిజెపిని నిలువరించాలన్నదే వామపక్షాల అభిమతం అని, మునుగోడులో మద్దతు అందులో భాగమే అన్నారు. మునుగోడులో టీఆర్ఎస్ గెలుపు తథ్యమని, రెండోస్థానం కోసమే కాంగ్రెస్, బిజెపిలు పోటీ- పడుతున్నాయి మంత్రి జగదీష్ రెడ్డి అన్నారు.

# కోమటిరెడ్డిని సొంత అన్నగా భావించా.. ఆయన వైఖరి బాధిస్తోంది

-మొదటి పేజి తరువాయి
భావించానని, అయితే ఆయన తనకు నమ్మక ద్రోహం చేశారని ఆమె ఆరోపించారు. మునుగోడు ఎన్నికల ప్రచారానికి రావాలని ఆయనను వేడుకున్నానని కూడా స్రవంతి అన్నారు. ఈ మేరకు శనివారం మీడియాతో మాట్లాడిన సందర్భంగా ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు.

కోమటిరెడ్డి వైఖరి తనను తీవ్రంగా బాధిస్తోందని స్రవంతి అన్నారు. సొంత పార్టీ అభ్యర్థి ప్రచారానికి దూరంగా ఉన్న కోమటిరెడ్డిపై అధిష్ఠానానికి ఫిర్యాదు చేయనున్నట్లు కూడా ఆమె చెప్పారు. మునుగోడులో ఓ ఆడబిడ్డగా ఒంటరి పోరు సాగిస్తున్నానన్నారు. అయినప్పటికీ మునుగోడు ఉప ఎన్నికల్లో ఎగిరేది కాంగ్రెస్ జెండానేనని స్రవంతి ధీమా వ్యక్తం చేశారు.

# బంజారాహిల్స్ డీఏవీ పాఠశాల కొనసాగింపుపై తర్జన భర్జన

- నాలుగేళ్ల చిన్నారిపై ప్రిన్సిపాల్ డ్రైవర్ అఘాయిత్యం
- స్కూల్ గుర్తింపు రద్దు చేసిన ప్రభుత్వం
- ఇతర పాఠశాలల్లో పిల్లలను సర్దుబాటు చేయాలని ఆదేశం
- ప్రత్యేక కమిటీ ద్వారా స్కూల్ ను కొనసాగించాలంటున్న తల్లిదండ్రులు




బంజారాహిల్స్ డీఏవీ పాఠశాల విషయంలో విద్యా శాఖ అధికారులు ఏం చేయాలన్న దానిపై తర్జన భర్జన పడుతున్నారు. ఈ పాఠశాలలో ఎల్ కేజీ చదువుతున్న నాలుగేళ్ల చిన్నారిపై స్కూల్ ప్రిన్సిపాల్ మాధవి వ్యక్తిగత కారు డ్రైవర్ అయిన భీమన రజనీకుమార్ లైంగిక దాడికి పాల్పడడం తెలిసిందే. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి, డ్రైవర్ రజనీ కుమార్, ప్రిన్సిపాల్ మాధవిని అరెస్ట్ చేశారు. దీన్ని తీవ్రంగా పరిగణించిన విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కఠిన చర్యలకు ఆదేశించారు. డీఏవీ పాఠశాల గుర్తింపు రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ స్కూల్లో సుమారు 700 మంది విద్యార్థులు చదువుతుండగా, వారు నష్టపోకుండా సమీపంలోని పాఠశాలల్లో సర్దుబాటు చేయాలని డీఈవోను మంత్రి ఆదేశించారు. పాఠశాల గుర్తింపు రద్దు చేయడంపై విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ఆందోళన వ్యక్తమవుతోంది. తమ పిల్లలను ఇతర పాఠశాలల్లో సర్దుబాటు చేస్తే విద్య దెబ్బతింటుందన్న ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి బదులు ప్రభుత్వమే ఒక కమిటీని ఏర్పాటు చేసి, దాని ద్వారా పాఠశాలను నిర్వహించాలంటూ విద్యార్థుల తల్లిదండ్రులు ప్రతిపాదన తీసుకొచ్చారు. దీనిపై విద్యా శాఖ అధికారులు ఓ నిర్ణయం తీసుకోనున్నారు.

# తాటిచెట్టుపై నుండి పడి గీత కార్మికుడి మృతి..



వరంగల్ జిల్లా నర్సంపేట మండలంలో విషాదం నెలకొంది. తాటిచెట్టుపై నుంచి పడి గీతకార్మికుడి చనిపోయిన ఘటన ఇవ్వాల (శనివారం) రాత్రి జరిగింది. దాసరిపల్లి గ్రామానికి చెందిన వల్లాల నందయ్య గౌడ్ తాటి చెట్టుపై నుండి పడి చనిపోయినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి కుటుంబానికి ఎక్స్?గ్రేషియా అందించాలని టీఆర్?ఎస్? పార్టీ నాయకులు అధికారులను కోరారు.

# ఎనిమిది మంది టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు బీజేపీలోకి వస్తున్నారు



తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ పై బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ రావు విమర్శలు గుప్పించారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కు హైదరాబాద్ లో మూలాలు ఉన్నాయని ఆయన అన్నారు. అందుకే ఇక్కడ సోదాలు జరుగుతున్నాయని చెప్పారు. కేసీఆర్ ఢిల్లీకి వెళ్లినప్పుడు కాంగ్రెస్ నేతలతో చర్చలు జరిపినట్టు తన వద్ద ఆధారాలు ఉన్నాయని తెలిపారు. తెలంగాణలో ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేల పైన బురద చల్లే కార్యక్రమం చేస్తున్నారని మండిపడ్డారు.

తనపై సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేసిన వాళ్లపై పరువునష్టం దావా వేస్తానని తెలిపారు. టీఆర్ఎస్ పార్టీ నుంచి బీజేపీలోకి పెద్ద ఎత్తున వలసలు ఉండబోతున్నాయని చెప్పారు. రంగారెడ్డి, కరీంనగర్, నల్గొండ, వరంగల్ జిల్లాల నుంచి ఇద్దరు చొప్పున టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు బీజేపీలోకి రాబోతున్నారని తెలిపారు. మునుగోడు ఎన్నికల తర్వాత ఈ చేరికలు ఉంటాయని అన్నారు.

# జవహర్‌లాల్ నెహ్రూ జాతీయ సైన్స్ ఎగ్జిబిషన్‌కు.. రాష్ట్రం నుంచి 9 మంది విద్యార్థులు

హైదరాబాద్, ఆంధ్రప్రభ: జవహర్‌లాల్ నెహ్రూ జాతీయ సైన్స్ ఎగ్జిబిషన్‌కు తెలంగాణ రాష్ట్రం నుంచి 9 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. కరీంనగర్ జిల్లా కొత్తపల్లి ఆల్ఫోర్స్ హైస్కూల్ నుంచి వి.సనీత రెడ్డి, శంకర్‌పట్నం కొత్తగట్టు జెడ్పీహెచ్‌ఎస్ నుంచి సీఏహెచ్. నిఖిల, సంగారెడ్డి గుమ్మడిదల జెడ్పీహెచ్‌ఎస్ నుంచి ఎస్‌కె.ఫాయిజాన్, హన్మకొండ లష్కర్ బజార్‌లోని ప్రభుత్వ హైస్కూల్ నుంచి కె.కౌశిక ఎంపికయ్యారు.గద్వాల్, సంగలలోని నోబుల్ హైస్కూల్ నుంచి ఎన్.విక్షిత, రాజన్న సిరిసిల్ల జిల్లాలోని గంబీరావ్‌పేట జెడ్పిహెచ్‌ఎస్ నుంచి సిహెచ్ వైష్ణవి, ఆదిలాబాద్ జిల్లా కుర, జైనాద్‌లోని జెడ్పిహెచ్‌ఎస్ నుంచి అఫ్రాన్ రాహుల్, నాగూర్ కర్నూల్ జిల్లా గౌరెడ్డి పల్లి జెడ్పీహెచ్‌ఎస్ నుంచి కె.కీర్తి, జి.తులసి, జనగాం జిల్లా దేవరుప్పలలోని బాలయేసు ఇంగ్లీష్ మీడియం పాఠశాల నుంచి కమ్మగాని శ్రీవిద్య ఎంపికయ్యారు.

# కేసీఆర్, కేఏ పాల్ ఇద్దరూ ఒక్కటే



మునుగోడు ఉప ఎన్నికలో నేతల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. ముఖ్యమంత్రి కేసీఆర్ ఏం చేసినా మునుగోడులో గెలిచేది తానే అని బీజేపీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో తనకు వ్యతిరేకంగా తప్పుడు ప్రచారం చేయిస్తున్నారని విమర్శించారు. కేసీఆర్, కేఏ పాల్ ఇద్దరూ ఒక్కటేనని చెప్పారు. మునుగోడులో జరుగుతున్నది సాధారణ ఎన్నిక కాదని... కురుక్షేత్ర యుద్ధమని అన్నారు. ఈ యుద్ధంలో తనతో పాటు ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా కలిసిరావాలని చెప్పారు. తన రాజీనామా దెబ్బకు ఫామ్ హౌస్ లో ఉన్న కేసీఆర్ కూడా మునుగోడుకు వస్తున్నాడని కోమటిరెడ్డి అన్నారు. జనాలను బురిడీ కొట్టించి నమ్మించే తెలివితేటలు కొన్ని రోజులు మాత్రమే నడుస్తాయని... ఆ తర్వాత జనాలెవరూ మీ మాట నమ్మబోరని చెప్పారు.

# ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాల అర్హత పరీక్షలో బీసీ స్టడీ సర్కిల్ విద్యార్థుల ప్రతిభ

ఎస్సై. కానిస్టేబుల్ పరీక్షా ఫలితాల్లో బీసీ స్టడీ సర్కిల్ విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో అర్హత సాధించడం అభినందనీయమని బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం అన్నారు. గ్రూప్ 2,3,4 పరీక్షలకు కూడా పేద విద్యార్థులకు బీసీ స్టడీ సర్కిల్ ద్వారా ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు.. యువత పెద్ద సంఖ్యలో చేరి ప్రభుత్వం అందించే సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని శనివారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సై, కానిస్టేబుల్ ప్రవేశ పరీక్షలో బీసీ స్టడీ సర్కిల్ నుంచి 1048 మంది అభ్యర్థులు అర్హత సాధించారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 12 స్టడీ సర్కిళ్లలో పోలీసు ఉద్యోగాల కోసం 2,980 మంది శిక్షణ పొందారని తెలిపారు.

# పోలీస్ కమిషనరేట్ ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో పాల్గొన్న

● మాడుగుల మండల టిఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు జర్పుల విజయ్ కుమార్ నాయక్



హైదరాబాద్ అంబర్పేట్ లో సిపిఎల్ మైదానంలో పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవం సందర్భంగా రాచకొండ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం కార్యక్రమంలో మాడుగుల మండల టిఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు జర్పుల విజయ్ కుమార్ నాయక్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి ఎస్ కె సమీర్, ఏసిపి నాగేంద్ర, మాడుగుల కానిస్టేబుల్ సుధాకర్,సాయిరాం,శివ నాయక్,వివేక్ కుమార్ నాయక్, రాకేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం



మునుగోడు ఉపఎన్నికల్లో భాగంగా శనివారం చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని 10,11,12, వార్డులల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి పాల్వాయి స్రవంతికి మద్దతుగా టి.పి.సి.సి. కార్యదర్శి, చౌటుప్పల్ క్లస్టర్ ఇంచార్జ్ కొత్తకుర్మ శివకుమార్ తో కలిసి ఇంటింటికి ప్రచారం నిర్వహించిన జిల్లా కౌన్సిలర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు, తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. మునుగోడు అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమంటూ మునుగోడులో ఉన్న ప్రజలు ముక్తకంఠంతో మాకు తెలియజేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ చైర్మన్ కామేష్, జంగయ్య, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు గుడ్ల అర్జున్, సైదులు, శివ, వివిధ వార్డు అధ్యక్షులు సత్యం, రమేష్, శ్రీనివాస్, నాగరాజు, రామ్ బాబు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మునుగోడు ప్రజలంతా కేసీఆర్ వైపే ఎమ్మెల్యే బేతి కార్పొరేటర్ బన్నాల





ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి ఆధ్వర్యంలో మునుగోడు ఉప ఎన్నికల ప్రచారం లో భాగంగా చౌటుప్పల్ పురపాలక సంఘం లక్కారం లోని 7,8 వార్డు ల ఇంఛార్జి ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి తో కలిసి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ టిఆర్ఎస్ నాయకులు లక్కారంలోని ఏడు ,ఎనిమిది , వార్డుల మునుగోడు ఉప ఎన్నిక ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించి టిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు

ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎద్దుల కొండలరెడ్డి ప్రధాన కార్యదర్శి కౌకొండ జగన్ ముదిరాజ్, రామానుజం, బాణాల నారాయణరెడ్డి, శీను నాయక్, చౌటుప్పల్ మున్సిపల్ టిఆర్ఎస్ నాయకులు శంకరన్న ఇతర నాయకులు ప్రచారంలో పాల్గొన్నారు,

నిన్న రాత్రి జరిగిన కేటీఆర్ రోడ్ షోలో ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి గారితో కలిసి పాల్గొన్న చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ మరియు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా కళాకారుడు జంగ్ ప్రహ్లాద్ ప్రథమ వర్ధంతి సభ

## హాజరైన కవులు కళాకారులు మేధావులు జర్నలిస్టులు,





తెలంగాణ ఉద్యమంలో అలుపెరుగని ఉద్యమం చేసినటువంటి ప్రజా కళాకారుడు ఉద్యమ నేత జంగ్ ప్రహ్లాద్ గత సంవత్సరం కూకట్పల్లి ప్రాంతంలో రోడ్డు ప్రమాదంలో పరమపదించిన విషయం అందరికీ తెలిసిందే.

నిన్న జంగ్ ప్రహ్లాద్ ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన స్వగ్రామమైన భువనగిరి ప్రాంతంలోని హన్మపురం లో ప్రథమ వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి తెలంగాణ నలదిక్కుల నుంచి పెద్ద ఎత్తున కవులు, కళాకారులు మేధావులు,జర్నలిస్ట్ లు బంధుమిత్రులు తరలివచ్చి మొదటి వర్ధంతి సభను విజయవంతం చేశారు.

జంగ్ ప్రహ్లాద్ మిత్ర బృందం మరియు కుటుంబ సభ్యుల కోరిక మేరకు గ్రామ సర్పంచ్ స్మారక స్తూప నిర్మాణానికి స్థలాన్ని కేటాయించారు. తదనంతరం

కుటుంబ సభ్యులు హన్మపురం గ్రామ సర్పంచ్ స్థూప నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కవులు కళాకారులు జంగ్ ప్రహ్లాద్ ను స్మరించుకుంటు పాటలు పాడుకుంటూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు మరియు మిత్రులు దరువు అంజన్న, నీలం శ్రీనివాస్, మోహన్ బైరాగి, నాగరాజన్న, శ్రావణి రెడ్డి ఆంజనేయులు, ఎల్లేష్ , మా పల్లె శంకర్ ,జుట్టు సాయి,నేర్నాల కిషోర్, బత్తుల సిద్దేశ్వర్, పిట్టల శ్రీశైలం, బోనగిరి కృష్ణ, దుడ్డు రాహుల్, సోమన్న జర్నలిస్టులు సుగ్రీవుడు, వెంకట్, కూరాకుల నరసింహ, బాలరాజ్, నర్సింగ్, డప్పు రామస్వామి, రంజిత్,సందీప్, శివ, కళాకారులు యాకన్న,రాజు ,బాలు ,సిరియాలు, తుర్కపల్లి జహంగీర్, కృష్ణ, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# అసంపూర్తి భవనాలను పూర్తిచేయడానికి 6.90 కోట్లు మంజూరు

## ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం నియోజకవర్గం తెరాస ప్రభుత్వంతోనే అభివృద్ధి పథంలో ముందుకెళ్తుంది.


గ్రామాలు , మున్సిపాలిటీలలో ప్రజలకు మౌళిక వసతులు కల్పించడంతోపాటు అసంపూర్తిగా మిగిలిపోయిన వివిధ సామాజిక భవనాలను పూర్తిచేయడానికి ఆరు కోట్ల తొంభై లక్షల రూపాయల నిధులను మంజూరు చేయించినట్లు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి వెల్లడించారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనం నిర్మాణం పూర్తిచేయడానికి ఇప్పటికే నలభై లక్షలు మంజూరు చేయించామని త్వరలో పనులు పూర్తిచేయిస్తామని తెలిపారు. ప్రస్తుతం మంజూరు చేయించిన నిధులతో అబ్దుల్లాపూర్ మెట్టు మండలంలో 2.45 కోట్లతో ( రెండుకోట్ల నలభై ఐదు లక్షలు ) 26 పనులు, ఇబ్రహీంపట్నం మండలంలో 1.60 కోట్లతో ( కోటి అరవై లక్షలు ) 21 పనులు,మంచాల మండలంలో 1.53 కోట్లతో ( కోటి యాభై మూడు లక్షలు ) 15 పనులు,యాచారం మండలంలో 1.32 కోట్లతో ( కోటి ముప్పైరెండు లక్షలు ) 23 పనులు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే వివరించారు.

స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకొని , మూడునెలల వ్యవధిలో ఈ పనులన్నింటిని పూర్తిచేసి , భవనాలన్నింటిని వినియోగంలోకి తేవాలని అధికారులను ఆయన ఆదేశించారు.

# పోలీస్ ఉద్యోగాల ప్రిలిమినరీ రిజల్ట్స్ లో ఎం.కె.ఆర్ ఫౌండేషన్ సంచలనం

**ప్రాథమిక ఫలితాల్లో 939 మందిని వరించిన విజయం**




ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి స్థాపించిన ఎం.కె.ఆర్ ఫౌండేషన్ ద్వారా పోలీస్ ఎస్.ఐ పరీక్షలకు శిక్షణపొందిన 580 మంది అభ్యర్థులలో 225 మంది అభ్యర్థులు ఉత్తీర్ణులయ్యారు. వీరిలో 119 మంది మహిళా అభ్యర్థులు106 మంది పురుషులు ఉన్నారు. అలాగే పోలీస్ కానిస్టేబుల్ పరీక్షలకు శిక్షణపొందిన 1050 మంది అభ్యర్థులలో 714 మంది అభ్యర్థులు ఉత్తీర్ణులయ్యారు. వీరిలో 397 మంది మహిళలు , 317 మంది పురుషులు తెలిపారు.

మొత్తం 939 మంది అభ్యర్థులు తెలంగాణ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు నిర్వహించిన ప్రాథమిక పరీక్షల్లో ఎం.కె.ఆర్ ఫౌండేషన్ నుండి శిక్షణపొందిన అభ్యర్థులు ఉత్తీర్ణులై శారీరక పరీక్షలకు ఎంపికయ్యారు.

ఫలితాల పట్ల ఆనందం వ్యక్తంచేసిన ఎమ్మెల్యే రెండవవిడత పరీక్షలకు త్వరలోనే ఈవెంట్స్ శిక్షణను ప్రారంభించనున్నట్లు ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ సత్తు వెంకటరమణారెడ్డి ప్రకటించారు.

# ఆయిల్ ఫామ్ తోటలో ఎన్నో లాభాలు రైతులకు

జనగామ జిల్లా కొడకండ్ల మండలం రామవరం గ్రామంలో జనగం జిల్లా రైతుబంధు సభ్యులు సిందే రామోజీ గారి వ్యవసాయ క్షేత్రం లో ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ మరియు ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు అతి తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు ఆర్జించదానికి ఆయిల్ పామ్ పెంపకం ఒక మంచి అవకాశం అని అన్నారు. ఇప్పటివరకు కొడకండ్ల మండలం లో 500 ఎకరాలకు ఆయిల్ పామ్ మొక్కల ఆర్జిలు వచ్చాయి. ప్రతి ఒక్క రైతు ఆయిల్ పామ్ సాగుకు ముందుకు రావాలని ఆయిల్ ఫామ్ ఫీల్డ్ అధికారి మౌనిక తెలిపారు. ఈ కార్యక్రమంలో కొడకండ్ల వ్యవసాయ అధికారి రాజు, ఆయిల్ ఫామ్ ఫీల్డ్ అధికారి కే మౌనిక తదితరులు పాల్గొన్నారు.



# D ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్ ని ప్రారంబించిన కార్పొరేటర్ సోదా కిరణ్



తెలంగాణ జాగృతి రాష్ట్ర ఉప అధ్యక్షులు దాస్యం విజయ్ భాస్కర్ జన్మదినాన్ని పురస్కరించుకుని 53వ డివిజన్ ప్రెసిడెంట్ ఎండీ ముర్తుజా ఆధ్వర్యములో కాకతీయ యూనివర్సిటీ ఎస్ డి ఎల్ సి ఈ గ్రౌండ్ లో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ని శనివారం కార్పోరేటర్లు సోదా కిరణ్ ,రాంప్రసాద్ టాస్ వేసి మ్యాచ్ ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు క్రీడా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# డీ ఏ వి స్కూల్ అత్యాచార ఘటన పై ఐద్వా"ఆధ్వర్యంలో డోర్నకల్లో నిరసన



హైదరాబాదులో జూబ్లీహిల్స్ డి ఏ వి స్కూల్లో జరిగిన చిన్నారి అత్యాచారం ఘటన పట్ల శనివారం డోర్నకల్ మజీద్ సెంటర్లో "ఐద్వా" మహిళాసంఘం ఆధ్వర్యంలో నిరసన,రాస్తారోకో నిర్వహించారు. వారు మాట్లాడుతూ చిన్నారులపై ఇలాంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వం కఠినంగా వివరించాలన్నారు. బాధితులకు తగిన రక్షణ కల్పించాలని వారు డిమాండ్ చేశారు

ఈకార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు కందునూరి.కవిత, మండల అధ్యక్షురాలు పావని.సరస్వతి,ఇతర మహిళా నాయకురాలు ఉమా, బాజు , కృష్ణవేణి, సి.హెచ్ భారతమ్మ, ఆర్.విజయ, సీఐటీయూ జిల్లా నాయకులు ఎం గిరిప్రసాద్, సీఐటీయూ మండల కార్యదర్శి దాసరి.మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# పీడీఎస్ బియ్యం పట్టివేత



జనగామ జిల్లా కొడకండ్ల మండల కేంద్రంలో ఉదయం బొలెరో వాహనం లో అక్రమంగా తరలిస్తున్న ప్రజా పంపిణీ బియ్యాన్ని 33 క్వింటాల్లా బియ్యాన్ని పట్టుకుని వాహనాన్ని, బియ్యాన్ని సీజ్ చేసి పోలీసు స్టేషన్ కి ఎస్ ఐ ఎల్ కొమురెల్లి తరలించడం జరిగింది. అలాగే ధరవత్ హరికిరణ్ ,ధీరవత్ గణేష్ వీరిద్దరూ బొమ్మల రామరం, భువనగిరి కి చెందిన వారు మరియు మరో గుర్తు తెలియని వ్యక్తి మొత్తం ముగ్గురూ వ్యక్తులపై కేస్ నమోదు చేయడం జరిగింది అని ఎస్ఐ కొమురెల్లి తెలిపారు,

# డా. చింతల రాకేశ్ భవానికి "2022 డా.ఏపీజే అబ్దుల్ కలాం ఎంపవర్మెంట్ పురస్కారం"

- డా.చింతల రాకేశ్ భవాని

భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం గారి 91వ జయంతిని పురస్కరించుకొని 2022 సంవత్సరానికి గాను ప్రతిష్టాత్మకమైన డా.ఏపీజే అబ్దుల్ కలాం ఎంపవర్మెంట్ పురస్కారాన్ని కవి, రచయిత ,గాయకులు, హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు అసిస్టెంట్ ప్రొఫెసర్,డాక్టర్ చింతల రాకేశ్ భవానికి తెలంగాణ శాసనమండలి సభ్యులు ఫరూక్ హుస్సేన్ ప్రముఖ సామాజికవేత్త శ్రీనివాస్ గౌర మహమ్మద్ ఖాలీద్ బిన్ జబారి బహుకరించారు. ఈ కార్యక్రమం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఎన్టీఆర్ హాలు లో నిర్వహించడం జరిగింది. ఈ పురస్కారాన్ని అంతర్జాతీయ సంస్థ అయిన హొలిస్టిక్ మెడిసిన్ రీసెర్చ్ ఫౌండేషన్ ప్రధానం చేసింది. కార్యక్రమానికి సభాధ్యక్షులుగా హొలిస్టిక్ మెడిసిన్ రీసెర్చ్ ఫౌండేషన్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ దీపక్ రౌత్ వ్యవహరించారు . ప్రేరణ సంస్థ నిర్వాహకులు డా.వసుధా రాణి సభా సమన్వయం చేశారు. ఈ సందర్భంగా డా.రాకేష్ భవాని మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం పేరిట ఈ పురస్కారానికి ఎంపిక చేసిన కమిటీకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ పురస్కారం తన బాధ్యతను మరింత పెంచిందన్నారు. రాకేశ్ భవాని తెలుగు భాషా సాహిత్యాలకు సంబంధించి వివిధ జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో పాల్గొని అనేక పత్ర సమర్పణలు చేశారు. "తెలుగు సినీ గేయ సాహిత్యం సమకాలీన సమాజ చిత్రణ (1960-70)" అన్న అంశంపై ఉస్మానియా విశ్వ విద్యాలయం నుండి 2020లో డాక్టరేట్ ను పొందడం జరిగింది.




ప్రతిష్టాత్మక "తానా" వారి ఆధ్వర్యంలో 21 దేశాలు పాల్గొన్న " ప్రపంచ మహా కవిసమ్మేళనం 21"లో భారతదేశం ప్రతినిధిగా నుండి నైజీరియా తెలుగు సంఘం తరపున పాల్గొని ప్రశంసలు పొందారు. తెలుగు భాషా చైతన్య సమితి,తెలంగాణ రచయితల సంఘం లచే 2022 కాళోజీ విశిష్ట పురస్కారంను,జాతీయ స్థాయిలో ఉత్తమ జాతీయ సేవా పథక ప్రోగ్రాం అధికారులకు అందజేసే ప్రతిష్టాత్మకమైన క్రిశా ఫౌండేషన్ వారి 2022 "కరంవీర" పురస్కారం అందుకున్నారు. అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా ఇచ్చే "దళితరత్న2021" పురస్కారాన్ని సాంఘిక సంక్షేమ శాఖ కమిషనర్ యోగితారానా,గోరటి వెంకన్న లచే స్వీకరించడం జరిగింది. గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన ప్రతిస్టాన్ సంస్థ వారిచే తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు సబితా ఇంద్రారెడ్డి,ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి చే" విద్యాసేవారత్న2021" పురస్కారం పొందడం జరిగింది. జాతీయ సేవా పథక రంగారెడ్డి జిల్లా ప్రోగ్రాం అధికారిగా కోవిడ్ సమయంలో నోడల్ అధికారిగా కూడా పనిచేసి అధికారుల ప్రశంసలు పొందారు. రంగారెడ్డి జిల్లా నెహ్రూయువ కేంద్ర కమిటీలో సలహా సభ్యునిగా పనిచేస్తున్నారు. రాకేష్ భవానిని ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్,వైస్ ప్రిన్సిపల్,అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

# టీఆర్ఎస్,బిజెపిలకు బుద్ధి చెప్పిన తర్వాతే తమ గ్రామాలకు

- తెలంగాణ అమరవీలు, ఉద్యమకారులు



ప్రజాశాంతి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె.ఏ.పాల్ శనివారం రోజు మధ్యాహ్నం చండూరు పట్టణంలో 33 జిల్లాల నుండి వచ్చిన తెలంగాణ అమరవీరుల కుటుంబ సభ్యులు, తెలంగాణ ఉద్యమకారులతో కలిసి చండూరులోని తెలంగాణ అమరవీల స్థూపం వద్ద పత్రిక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్క అమరుల కుటుంబాలకు కానీ ఉద్యమకారులకు కానీ న్యాయం జరగలేదని కెసిఆర్ ఫ్యామిలీకీ ఉద్యోగాలు వచ్చాయి, డబ్బులు వచ్చాయి,వీరికి మాత్రం ఏమీ రాలేదని విమర్శించారు. తెలంగాణ ఉద్యమకారుడు పిడమర్తి నాగరాజు నల్గొండ జిల్లా హుజూర్నగర్ మండలం రాయిని గూడెం గ్రామవాసి అయినా పిడమర్తి నాగరాజు 2011 ఆగస్టు 15వ తేదీ నాడు రైలు రోకో సందర్భంగా తెలంగాణ కోసం ఆత్మహత్య ప్రయత్నం నుంచి రెండు కాళ్లు ఒక చేయి పోగొట్టుకొని ఈరోజు బ్రతుకు భారమై జీవిస్తున్నాడు. నాలాంటి ఉద్యమకారుల బతుకులాగం కావడానికి అమరుల కుటుంబాలు రోడ్డు మీద పడటానికి కారణం కేసీఆర్ కుటుంబం అని విమర్శించారు. తెలంగాణ మరుల కుటుంబంలో రాష్ట్ర ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు రఘు మారెడ్డి మాట్లాడుతూ బిజెపికి ఓట్లు అడిగే నైతిక హక్కు ఉందా అని ప్రశ్నించారు. తెలంగాణ సెంటిమెంట్ ను వాడుకోవడమే తప్ప వారు చేసిన ఏమీ లేదని విమర్శించారు. టిఆర్ఎస్ పార్టీ అమర వీరులకుటుంబాలను ఆదుకోవడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు ఇదే మునుగోడు గడ్డపై ఉండి టీఆర్ఎస్,బిజెపిలకు బుద్ధి చెప్పిన తర్వాతే తమ గ్రామాలకు వెళ్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అమరవీరుల కుటుంబాల రాష్ట్ర ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రఘుమా రెడ్డి, అమరవీరుల కుటుంబ సభ్యులు వరంగల్ రవి, మహబూబాద్ స్వప్న, బెజ్జంకి రమ,గద్వాల జ్యోతి,ఇతర జిల్లాల అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఎస్సీ స్మశాన వాటికకు నిధులు మంజూరు చేయాలని కమిషనర్ కు వినతిపత్రం

- కాంగ్రెస్ టిపిసిసి ఏ బ్లాక్ సభ్యులు మర్రి నిరంజన్ రెడ్డి



ఆదిబట్ల గ్రామము లోని రెవెన్యూ సర్వే నెంబర్ 656 గల భూమిని ప్రభుత్వ అవసారాల నిమిత్తము 158 ఎకరముల భూమిని మా ఆదిబట్లు రైతులు దగ్గరి నుండి తీసుకున్నారు. అప్పుడు గ్రామ అవసరాల నిమిత్తము అనగా స్మశాన వాటిక గురించి నాలుగు ఎకరముల భూమిని కెటాయించినారు. ఇట్టి నాలుగు ఎకరాల భూమిలో సమాదులు కానీ, దహనములు కాని గ్రామ ప్రజలు వినియో గించుచున్నారు. కానీ ఇట్ల భూమిలో ఏలాంటి సౌకర్యములు లేవు. కావునా తమరి పురపాలక సంఘం నిధులనుండి, దహనవాటికలు, స్త్రీ మరియు పురుషుల స్నానాల గదులు, చుట్టూ ప్రహారి గోడ నిర్మాణము చేయుటకు సుమారు 20,00,000 అక్షరాలు ఇరువై లక్షల రూపాయలు మంజూరి చేయాలి ఆదిభట్ల గ్రామ పెద్దలు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆదిభట్ల గ్రామ పెద్దలు పల్లె సాయిబాబా గౌడ్,పతిగల్లా వెంకటయ్య,గజ్జల నరసింహ,పల్స యాదయ్య,పల్లె రవీందర్ గౌడ్,దుబ్బాకుల జంగయ్య గౌడ్,గుడి దేవుని మల్లిబాబు గౌడ్ పాల్గొన్నారు.

# నియోజకవర్గ ఎస్ సి విభాగ అధ్యక్షునికి చిరు సన్మానాలు





ప్రజలకు పేరు పరిచయం లేని వ్యక్తి ఎపుడూ ప్రజల మధ్యలోనే ఉండి ప్రజల సమస్యలు తెలుసుకొని సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసి కృషీవలుడు మన వెన్న అశోక్ కుమార్. ఇటీవల ప్రజలతో పూర్తిగా మమేకం కావడం రేగా మార్క్ ని నియోజకవర్గం లో ప్రతీ కార్యకర్తకు ముందస్తు తెలియజేస్తూ.... ఎన్నికలు ఎపుడు జరిగినా రేగా గెలుపు తథ్యమని దానికోసం ఎటువంటి కష్టానికైనా ఎదురునిలవాలని అశోక్ అన్నారు.

ఇదే ప్రయత్నంగా అశ్వాపురం గొల్లగూడెం వాస్తవ్యులు హేమ చంద్ర, రాజేష్, ఇరు దంపతులు ,కరకగూడెం గ్రామప్రజలు దళిత ఔన్నత్యానికి పాటు పడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రతీ సంక్షేమ పథకాన్ని అందరికి చేరేలా కృషి మరువలేని నాయకుడికి ఘన సన్మానం చేశారు. ముమ్మందు ప్రజల సేవలో ముందుకు వెళ్తూ అందరి అభిమానులు పొందుతూ అభివృద్ధిలో ఉండాలని పలు గ్రామ ప్రజలు వెన్న అశోక్ ని దీవించారు.

# మహిళ బిల్డింగ్ ను పరిశీలించిన మాజీ కార్పొరేటర్

## ముద్దగౌని లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్



శనివారం రోజు బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మి ప్రసన్న రామ్మోహన్ గౌడ్

బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్ నగర్ లోని మహిళ బిల్డింగ్ ను సందర్శించి పరిశీలించారు. బిల్డింగ్ నిర్మాణం పూర్తి అయిన మౌలిక సదుపాయాలు కరెంట్,టైల్స్, ఫ్యాన్స్ వంటివి పూర్తి కాలేదని తెలుసుకున్న మాజీ కార్పొరేటర్ సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడారు. దీపావళి పండుగ తరువాత పెండిగ్ లో ఉన్న పనులన్నీ పూర్తి చేస్తామని అధికారులు చెప్పారని మాజీ కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మ,భార్గవి, అర్చన,అరుణ,లావణ్య,ఉమారాణి,గాయత్రి,మమత,జ్యోతి తదితులున్నారు.

# మీ ఉప్పులో అయోడిన్ ఉందా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అవగాహన

జాతీయ అయోడిన్ రుగ్మాతల నివారణ దినోత్సవం సందర్భంగా శనివారం డోర్నకల్ మండలం చిలుకొడు సబ్ సెంటర్ పరిధిలోని పకీరతండా పాఠశాల,అంగన్వాడీ సెంటర్లలో మరియు పలు తండాలలో ప్రజలకు అయోడిన్ లోపం వల్ల వచ్చే అనారోగ్య సమస్యల పై డోర్నకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో హెచ్ఈ శారద, అవగాహన కల్పించారు. అయోడిన్ లోపం వల్ల గొంతువాపు , మరుగుజ్జుతనం,వయసుకు తగ్గ చురుకుదనం లేకపోవడం వంటి లక్షణాలు సంభవిస్తాయిని ప్రతి కుటుంబం అయోడిన్ ఉన్న ఉప్పు నే వాడాలని, ప్రజలకు సూచించారు. ప్రజలు వాడే ఉప్పులో అయోడిన్ లోపం ఉందో లేదో తెలుసుకోవడానికి ఆశలకు ఏఎన్ఎం లకు, ఒక కిట్టు ఇచ్చామని అది ఎలా



ఉపయోగించాలోకూడా వారికి ట్రైనింగ్ ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్ మాస్టర్, టీచర్లు ఏఎన్ఎం లు ఆశా కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

# వరదనీటి డ్రైన్ పనులను పరిశీలన

- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్ రెడ్డి

హయత్ నగర్ డివిజన్ పరిధిలోని బంజారా కాలనీ లోని అంబేద్కర్ నగర్ వద్ద జరుగుతున్న వరదనీటి డ్రైన్ పనులను ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ దాదాపు 7 కోట్ల రూపాయల వ్యయంతో 1800 మీటర్ల పొడవుతో 8 ఫీట్ల వెడల్పు,5 ఫీట్ల లోతుతో హయత్ నగర్ బాతుల చెరువు నుండి కట్ట మైసమ్మ ప్రక్క నుంచి, తిరుమల కాలనీ, ఆర్.టీ.సీ.మాజ్దార్ కాలనీ, అంబేద్కర్ కాలనీ, రంగనాయకుల గుట్ట,పెద్ద అంబర్ పేట, ఇంజపూర్ లింక్ కాలువ దగ్గర కలవడం జరుగుతుంది అని తెలిపారు. దాదాపు 80% పనులు పూర్తి కావడం జరిగింది అని తెలిపారు. అలాగే ఇట్టి నిర్మాణ పనుల్లో భాగంగా రెండు కట్టడాలు అడ్డుగా రావడం జరిగింది. వారిని ఒప్పించి డ్రైన్స్ పనులకు మార్గం సుగమం చేయడం జరిగిందని తెలిపారు. ఇట్టి పనులు పూర్తి అయితే ఎలాంటి వరదనీటి సమస్యలు ఉండవని సుధీర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ తెరాస పార్టీ అధ్యక్షులు చెన్నగొని శ్రీధర్ గౌడ్,భాస్కర్ సాగర్,గోవర్ధన్ నాయక్,బాలు నాయక్,మకట్ లాల్,రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.



# "ప్రజల వద్దకు ఆర్టీసీ" డీయం రాజ్యలక్ష్మి

అశ్వారావుపేట ఆర్టీసీ బస్టాండ్ లో శనివారం రోజు ఆర్టీసీ డీఎం యు రాజ్యలక్ష్మి







అధ్యక్షతన ప్రజల వద్దకు ఆర్టీసీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి హాజరైనారు. ఈ సందర్భంగా రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ఈనెల 27వ తారీకు నుంచి తిరుపతికి బస్సు సర్వీస్ ప్రారంభిస్తున్నట్లు ఆమె తెలిపారు టైమింగ్స్ మధ్యాహ్నం ఒంటిగంట నలభై నిమిషాల కి అశ్వారావుపేట నుండి సత్తుపల్లి కి బయలుదేరుతుందని, సత్తుపల్లి నుంచి తిరుపతికి మూడు గంటల కు బయలుదేరుతున్నారు. అలాగే తిరుపతి నుండి అశ్వారావుపేట కు సాయంత్రం మూడు గంటల కు బస్సు సర్వీస్ ప్రారంభిస్తున్నట్లు ఆమె తెలిపారు. అలాగే తిరుపతిలో దర్శన టికెట్లు కూడా ఆర్టీసీ కాంప్లెక్స్ లోనే అందుబాటులో ఉంటాయని దీనిని ప్రజలందరూ భక్తులు వినియోగించుకోవాలని ఆమె కోరారు. అలాగే ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్ మూర్తి మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థ మనకి అశ్వారావుపేట నుండి తిరుపతికి బస్సు సర్వీస్ చాలా అదృష్టం అని, ఈ యొక్క అవకాశాన్ని ప్రజలందరూ కూడా వినియోగించుకోవాలని ఆయన ప్రజలను ప్రయాణికులను కోరారు అలాగే ఆర్టీసీ కి అందరూ కూడా ఆర్టీసీలో ప్రయాణించి ఆర్టీసీకి ఆదాయం సమకూరే విధంగా ప్రజలు సహకరించాలని ఆయన ప్రయాణికులను కోరారు. ఈ కార్యక్రమానికి స్టేషన్ మేనేజర్ గడ్డం శ్రీనివాస్, సిబ్బంది ఎన్. సునీత, ఆనంద్, వర్కర్స్ ప్రేమ్, రాంబాబు, ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణలక్ష్మీ,షాదిముబారక్ చెక్కులు పంపిణీ చేసిన . .జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత

**బూర్గంపహాడ్** మండలం లోని కళ్యాణాలక్ష్మి, షాదీముభారక్ చెక్కులను భద్రాద్రి జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు,రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక నియోజకవర్గ శాసన సభ్యులు రేగా ఆదేశాల మేరకు మండల తహసీల్దార్ కార్యాలయంలో జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత లబ్ధిదారులకు అందజేశారు.

ఈ కార్యక్రమంలో మండల బి ఆర్ ఎస్ అధ్యక్షులు గోపి రెడ్డి రమణా రెడ్డి, పి ఏ సి ఎస్ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, స్థానిక సర్పంచ్ సిరిపురపు స్వప్న, బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్,యువజన అధ్యక్షులు గోనెల నాని, మండల ప్రధాన కార్యదర్శి జక్కం సుబ్రహ్మణ్యం, వెంకటేశ్వర రెడ్డి, పట్టణ అధ్యక్షుడు, సోహైల్ పాషా, మైనారిటీ మండల ఉపాధ్యక్షులు గుల్ మహ్మద్, ఏ ఎమ్ సి డైరెక్టర్ శ్రీను నాయక్ ,సారపాక టౌన్ ప్రెసిడెంట్ కొనకంచి శ్రీను, సారపాక టౌన్ ప్రధాన కార్యదర్శి ఏసోబు,మాజీ ఎంపీటీసీ జక్కం సర్వేశ్వరావు, మాజీ జడ్పీటీసీ భూపల్లి, ఇసంపల్లి వెంకటేశ్వర్లు,బర్ల సత్యనారాయణ వేణు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com